కృష్ణకాలనీ : గడ్డిగానిపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



టేకుమట్ల : రామకృష్ణాపూర్(వీ)లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

- గ్రామాల్లో పార్టీ శ్రేణుల విస్తృత ప్రచారం
- కారు గుర్తుకే ఓటు వేయాలని అభ్యర్థన
- గ్రామీణుల్లో సానుకూల స్పందన

టేకుమట్ల, అక్టోబర్ 30 : మండలంలోని రామకృష్ణాపూర్(వీ)లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరిగి కారు గుర్తుకు ఓటు వేసి గండ్ర వెంకటరమణారెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను గ్రామస్తులకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ మల్లారెడ్డి, జడ్పీటీసీ తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు రవి, తిరుపతి, సర్పంచ్ లతా రామారావు, గ్రామ అధ్యక్షుడు లచ్చె లచ్చయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగారెడ్డి, గంధం సారయ్య, ఆది రఘు, సమ్మయ్య, ఐలయ్య, కుమారస్వామి, జంగపెల్లి సారయ్య, మల్లయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తో అభివృద్ధికి బాటలు వేయండి

కృష్ణకాలనీ : రాబోయే ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటువేసి బీఆర్ఎస్ పట్టం కట్టండి...అభివృద్ధికి బాటలు వేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణీ సిద్ధూ, బీఆర్ఎస్ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేశ్ కోరారు. గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ గడ్డిగానిపల్లిలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు సాయికృష్ణారెడ్డి, ఆలయ డైరెక్టర్ గజ్జె శ్యామ్, వార్డు అధ్యక్షుడు గోనె రవీందర్, బీఆర్ఎస్ నాయకులు రాజ సమ్మయ్య, దుర్గం అశోక్, రామయ్య, మహిళలు పాల్గొన్నారు.

ఆయా వార్డుల్లో జోరుగా ప్రచారం

మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గండ్ర హరీశ్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఆయా వార్డుల్లో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు సోమవారం ఎన్నికల ప్రచారం ముమ్మరం చేశారు. కౌన్సిలర్లు ఎడ్ల మౌనిక, రజితా మల్లేశ్, మమతా రాయమల్లు, బీ రజిత, ఎం తిరుపతి, కో ఆప్షమెంబర్ ఇర్ఫాన్, వార్డు ఇన్‌చార్జి విజేత చిరంజీవి, వార్డు అధ్యక్షుడు ఆర్ రమేశ్, పీఏసీఎస్ చైర్మన్ సంపత్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు బుర్ర రాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం

మహదేవపూర్ : బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పార్టీ మ్యానిఫెస్టోపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని బొడ్రాయి వద్ద బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. బీఆర్ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ కృషితోనే మారుమూల గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమైందని గుర్తు చేశారు. ప్రజలు బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మంథని డివిజన్ మహిళా అధ్యక్షురాలు గీతాబాయి, మహిళా మండల అధ్యక్షురాలు స్వప్నా మల్లారెడ్డి, కాళేశ్వర ఆలయ డైరెక్టర్లు కుంభం పద్మ, కలికోట దేవేందర్, ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్, కాళేశ్వర ఆలయ మాజీ చైర్మన్ వెంకటస్వామి, అన్కారీ ప్రకాశ్, అన్కారీ ప్రభాకర్, కారెంగుల బాపు రావు, కూరతోట శ్రీహరి, తడకల రమేశ్, పట్టణ అధ్యక్షుడు కూరతోట రాకేశ్, ఉపాధ్యక్షులు లింగాల రామయ్య, తారా చందు, యూత్ మండల అధ్యక్షుడు అలీంఖాన్, యూత్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మెరుగు శేఖర్, యూత్ టౌన్ అధ్యక్షుడు రాజశేఖర్, యూత్ ఉపాధ్యక్షుడు తోట మనోజ్, సోషల్ మీడియా ఇన్‌చార్జి దబ్బెట రవీందర్, వార్డు సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సుభాష్‌కాలనీలో..

భూపాలపల్లి రూరల్ : భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సుభాష్‌కాలనీలో కౌన్సిలర్ ముంజంపెల్లి మురళీధర్ ఆధ్వర్యంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, బూత్ కమిటీ సభ్యులు సోమవారం ఇంటింటికీ ప్రచారం చేశారు. బీఆర్ఎస్ మ్యానిపెస్టో, ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గండ్ర సాయిరెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్దన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రమేశ్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గండ్ర రమణారెడ్డిని ఆశీర్వదించండి
సర్పంచ్ దేవేందర్‌గౌడ్

గణపురం : గండ్ర వెంకటరమణారెడ్డిని ఆశీర్వదించి గెలిపించాలని సర్పంచ్ నారగాని దేవేందర్‌గౌడ్ కోరారు. మండల కేం ద్రంలో సోమవారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఎం శివశంకర్ గౌడ్, గ్రామ అధ్యక్షుడు గుర్రం తిరుపతి గౌడ్, బీఆర్ఎస్ నాయకులు మల్లికార్జున్, రవీందర్‌రెడ్డి, శంకర్, హమీద్, రాధాకృష్ణ, సంపత్, చందర్, ప్రవీణ్, ఎన్ మోహన్ పాల్గొన్నారు. అలాగే మండలంలోని సీతారాంపురంలోని ఆంజనేయస్వామి ఆలయంలో బీఆర్ఎస్ మేనిఫెస్టోతో బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. భూపాలపల్లి ఏఎంసీ చైర్మన్ లక్ష్మీనరసింహరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోతే కరుణాకర్‌రెడ్డి, సర్పంచ్ భద్రయ్య, ఎంపీటీసీ అశోక్‌రెడ్డి, యూత్ నాయకులు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లిలో..

మొగుళ్లపల్లి : మండలంలోని మేదరమెట్లలో సోమవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తిరుపతిరావు, సర్పంచ్ అరవిందర్‌రెడ్డి, పెంతల మల్లారెడ్డి పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి : మేదరమెట్లలో..

మహదేవపూర్ : మ్యానిఫెస్టోను వివరిస్తున్న నాయకులు

భూపాలపల్లి రూరల్ : ప్రచారం చేస్తున్న పార్టీ శ్రేణులు

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

మహదేవపూర్, అక్టోబర్ 30 : సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అంబట్‌పల్లి పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ జగదీశ్ సూచించారు. సోమవారం మండల పరిధిలోని రాపల్లికోట గ్రామంలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ మషూక్ అలీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

రేగొండ, అక్టోబర్ 30 : మండలంలోని పలు గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను సోమవారం చిట్యాల సీఐ వేణుచందర్, రేగొండ ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి పరిశీలించారు. మండల కేంద్రంతో పాటుగా రంగయ్యపల్లె, దుంపిళ్లపల్లె, భాగిర్థిపేట, కొత్తపల్లిలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. మౌలిక వసతుల నివేదికను జిల్లా ఎన్నికల అధికారికి అందజేయనున్నట్లు ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

మహాముత్తారం, అక్టోబర్ 30: మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. హట్కర్ హరిసింగ్, హట్కర్ రాజు, వాంకుడోత్ సోక్లా నాయక్, ఉమ్మళ్ల శ్రీను, తిప్పనపల్లి అంకయ్య, నీలాల సారయ్య, మండపు నారాయణ, గుండపు బాపు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. ప్రశాంత్‌రెడ్డి, దేవేందర్ రెడ్డి, మీర్జాసాలర్‌బేగ్, సురేందర్, గుండాల రాజు, టీ రమేశ్, పూల్‌సింగ్ పాల్గొన్నారు.



గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న పుట్ట శైలజ

పారాలీగల్ వలంటీర్లకు రెండోరోజు శిక్షణ

కృష్ణకాలనీ, అక్టోబర్ 30 : జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని మండలాల్లో ఇటీవల నియమించిన పారా లీగల్ వలంటీర్లకు జిల్లా కోర్టు ఆవరణలో డీఎల్ఎస్ హాల్‌లో సోమవారం రెండోరోజు శిక్షణ కొనసాగింది. సమావేశంలో సీనియర్ న్యాయవాది మాట్లాడుతూ మోటర్ వెహికిల్ చట్టం, రోడ్డు భద్రత, యాక్సిడెంట్ చట్టాలు, ఇన్సురెన్స్‌కు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పారా లీగల్ వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ భవేశ్‌మిశ్రా

ఎన్నికల మార్గదర్శకాలపై అవగాహన ఉండాలి
జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి భవేశ్‌మిశ్రా

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 30 : ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై అధికారులకు అవగాహన ఉండాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి భవేశ్‌మిశ్రా అన్నారు. సోమవారం సమీకృత కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పోలింగ్ కేంద్రాల్లో అధికారులు చేయాల్సిన విధులపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ అధికారులకు ఈవీఎం యంత్రాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈవీఎం యంత్రాల పై వీవీ ప్యాట్ల కనెక్షన్ పకడ్బందీగా చేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, నోడల్ అధికారులు, తహసీల్దార్లు, సెక్టోరియల్ అధికారులు, ఎంపీడీవోలు, ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు లావాదేవీలపై ప్రత్యేక నిఘా

బ్యాంకు ఖాతా లావాదేవీలపై నిఘా అంశంపై సంబంధిత బ్యాంక్ అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల విధుల నుంచి ఎవరికి మినహాయింపు ఇవ్వడం కుదరదన్నారు. జిల్లాలో మైక్రో అబ్జర్వర్ల విధుల కేటాయింపు వివరాలు సమర్పించాలన్నారు. ఒకేసారి పెద్ద మొత్తంలో విత్‌డ్రా జరిగిన వెంటనే సమాచారం అందించాలన్నారు. ఎన్నికలకు అయ్యే ఖర్చులు ఆ ఖాతా నుంచి మాత్రమే ఖర్చు చేయాల్సి ఉంటుందని, అంశాన్ని సైతం బ్యాంకర్లు పరిశీలించాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎల్ డీఎం తిరుపతి, బ్యాంకర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికైన కమిటీ సభ్యులతో బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్ మాదారం మహిళా కమిటీ ఎన్నిక

మహాముత్తారం, అక్టోబర్ 30 : మండలంలోని మాదారంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీని మహిళా మండల అధ్యక్షురాలు లింగమల్ల రమాదేవి ఆధ్వర్యంలో సోమవారం ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షురాలిగా బెల్లంకొండ కవితను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాటారం ఏఎంసీ వైస్ చైర్మన్ రాధారపు స్వామి, జిల్లా నాయకులు బొబ్బిలి వెంకయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహ్మద్ గౌస్‌బాబు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పంతకాని లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దంపతుల ప్రత్యేక పూజలు

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 30 : భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మంజూర్‌నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పక్కన గల వెంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే దంపతులు వెంకటరమణారెడ్డి, జ్యోతి దంపతులు పూజలు చేశారు. పూజలో భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని గండ్ర దంపతులు కోరారు. ఆలయ ట్రస్ట్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

నేటి నుంచి సామాజిక తనిఖీ

మహదేవపూర్, అక్టోబర్ 30 : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులపై 13వ విడుత సామాజిక తనిఖీపై సోమవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రవీంద్రనాథ్ మాట్లాడుతూ పలు గ్రామాల్లో తనిఖీ చేస్తామన్నారు. తనిఖీ టీం ఇన్‌చార్జి మాట్లాడుతూ నేటి నుంచి జీపీల వారీగా ఉపాధిహామీ పథకంలో చేపట్టిన పనులపై తనిఖీలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏపీవో రమేశ్, టీఏలు, ఎఫ్ఏలు, జీపీ కార్యదర్శులు, సోషల్ ఆడిట్ బృందం సభ్యులు, వీఎస్ఏలు తదితరులు పాల్గొన్నారు.